జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం | 18 | జూన్ | 2025 • పేజీలు : 4



# భద్రాద్రి కొత్తగూడెంలో నూతన నవోదయ విద్యాలయం ఏర్పాటు : మాజీ ఎంపీ నామ



▪ బీఆర్ ఎస్ పార్టీ చేసిన కృషి ఫలితమే నూతన నవోదయ విద్యాలయాలు మంజూరు - మాజీ ఎంపీ నామ

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రానికి ఏడు జవహర్ నవోదయ విద్యాలయాలు మంజూరవడం బీఆర్ ఎస్ పార్టీ సాగించిన నిరంతర కృషికి ఫలితమని బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. మంగళవారం మీడియాకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. భద్రాద్రి కొత్తగూడెం, జగిత్యాల, మహబూబ్ నగర్, మేడ్చల్, నిజామాబాద్, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాల్లో ఈ విద్యాసంస్థలు స్థాపించబోతున్నాయని, ఈ ఏడాది జూలై 14 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని సంబంధిత శాఖ అధికారులు వెల్లడించారన్నారు. వీటితో రాష్ట్రంలో జవహర్ నవోదయ విద్యాలయాల మొత్తం సంఖ్య 16కి చేరిందని తెలిపారు. తెలంగాణ

మిగతా 2 లో...

▪ ప్రజల సమస్యల పరిష్కారం దిశగా పటిష్ట చర్యలు
▪ ప్రజలకు మన సంతోషాన్ని పంచాలి, వారిపై మన అసంతృప్తి ప్రదర్శించొద్దు
▪ బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహణ





ముజమ్మిల్ ఖాన్

# ఖమ్మం జిల్లా ప్రగతి కొనసాగించాలి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక రాష్ట్రంలో ప్రజల అభివృద్ధి, సంక్షేమ అంశాలలో ఖమ్మం జిల్లా కొనసాగిస్తున్న విజయగాధను కొన సాగించాలని బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ సంచాలకులుగా బదిలీపై వెళ్తున కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాన్ని జిల్లా అధికారుల బృందం నిర్వహించారు. కలెక్టరేట్ కు చేరుకున్న ముజమ్మిల్ ఖాన్ కు గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఎన్.సి.సి. కెడేట్స్, ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఖమ్మం జిల్లాలో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ప్రగతిని ఉద్యోగులు గుర్తు చేసుకున్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ గా ముజమ్మిల్ ఖాన్ జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రణాళి కాబద్ధంగా చర్యలు తీసుకున్నారని, స్నేహపూర్వక వాతావరణంలో అధి కారులంతా మంచి బృందంగా ఏర్పడి ప్రజా సమస్యలు పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేసేలా

మిగతా 2 లో...

# సాఫీగా జరుగుతున్న 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ

▪ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్
▪ 3 లక్షల 3 వేల 596 మంది రేషన్ కార్డులకు అందిన మూడు నెలల రేషన్
▪ జూన్ 30 వరకు రేషన్ షాపులలో రేషన్ బియ్యం పంపిణీ
▪ ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను తనిఖీ చేసిన డిసిఎస్ఓ



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మూడు నెలల రేషన్ పంపిణీ ప్రక్రియ సాఫీగా జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల శాఖ

మిగతా 2 లో...



# గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులు అరెస్ట్

▪ పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన కూసుమంచి పోలీసులు

**కూసుమంచి జూన్17 ప్రజా జ్యోతి:** గంజాయి విక్రయించేందుకు మోటార్ సైకిల్ పై వెళ్తున్న ముగ్గురు యువకులను కూసుమంచి పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. కూసుమంచి ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం తన సిబ్బందితో కలిసి ఉదయం కూసుమంచి నుండి నాన్ తండా వెళ్ళు రోడ్డు లో వాహనములు తనికి చేస్తుండగా అనుమానాస్పదంగా ముగ్గురు వ్యక్తులు బజాజ్ పలస్సర్ మోటార్ సైకిల్ మీద అటుగా వస్తూ ముగ్గురు యువకులు పోలీసులను చూసి పారిపోయేందుకు ప్రయత్నించారు. పోలీసులకు అనుమానం వచ్చి వారిని పట్టుకొని విచారించగా ఒరిషా రాష్టానికి చెందిన రమేష్ అనే వ్యక్తి దగ్గర కొనుగోలు చేసి తీసుకొని వచ్చి, అట్టి గంజాయిలో 100 గ్రాముల గంజాయిని

మిగతా 2 లో...

## భద్రాద్రి కొత్తగూడెంలో నూతన నవోదయ విద్యాలయం ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి...)

నూతన జిల్లాల ఏర్పాటుకు అనుగుణంగా కొత్త నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని 17వ లోక్ సభలో బీఆర్ ఎస్ తరఫున గట్టిగా డిమాండ్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా నామ గుర్తు చేశారు. ప్రత్యేకించి భద్రాద్రి కొత్తగూడెం వంటి వెనుకబడిన జిల్లాల్లో ఈ పాఠశాలలు ఏర్పాటు కావాలని పార్లమెంటు వేదికగా మాట్లాడటమే కాకుండా, పలుమార్లు కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఈ విషయంలో కేంద్రానికి లేఖలు రాసినట్లు వెల్లడించారు. రాష్ట్రానికి 21 నవోదయలు అవసరమన్నా, కేవలం 7 మాత్రమే మంజూరు చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. నవోదయ విద్యాలయాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత విద్యను అందించేందుకు దోహద పడతాయన్నారు. గ్రామీణ యువతకు సువర్ణ అవకాశం లాంటి ఈ పాఠశాలలు వారికి నాణ్యమైన విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధత కల్పిస్తాయని నామ అన్నారు. ఈ విద్యా సంస్థలు కేవలం విద్యను అందించడంలోనే కాదు, గ్రామీణ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలోనూ కీలక పాత్ర పోషిస్తాయన్నారు. నవోదయ విద్యాలయం ఏర్పాటు ద్వారా గ్రామీణ యువతకు మెరుగైన భవిష్యత్తు దిశగా దారి వేసేలా అవుతుందని, వారి ప్రతిభను దేశస్థాయిలో వెలుగులోకి తీసుకొచ్చేలా చేస్తుందని నామ అభిప్రాయపడ్డారు. ఈ విద్యాలయాలు, నాణ్యమైన ఉచిత విద్యతో పాటు జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సన్నద్ధత కల్పిస్తూ, వెనుకబడిన వర్గాలకు ఇది ఒక సువర్ణావకాశంగా నిలుస్తుందని నామ పేర్కొన్నారు.

## సాఫీగా జరుగుతున్న 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ

(మొదటి పేజీ తరువాయి...)



అధికారి చందన్ కుమార్ తెలిపారు.మంగళవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, ఖమ్మం అర్బన్ మండలంలోని శ్రీనివాస్ నగర్, ప్రకాష్ నగర్ లో రేషన్ షాపులను డిప్యూటీ తహసిల్దార్ తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ నెలలో 3 నెలల రేషన్ ను రేషన్ కార్డుదారులకు రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేస్తున్నామని, దీని కోసం మన జిల్లాకు 21 వేల 915 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం స్టాక్ వచ్చిందని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఉన్న 4 లక్షల 15 వేల 904 రేషన్ కార్డులకు ఇప్పటి వరకు 3 లక్షల 3 వేల 596 రేషన్ కార్డులకు రేషన్ షాప్ ల నుంచి మూడు నెలల రేషన్ అందిందని అన్నారు. రేషన్ బియ్యం సరఫరా అంశంలో అప్రమత్తంగా ఉండాలని, అక్రమ బియ్యం రవాణా జరగకుండా ఉండేందుకు అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో, ఆర్డిఓ ల ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నామని అన్నారు.జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయం పరిధిలో విధులు నిర్వహిస్తున్న డిప్యూటీ తహసీల్దార్లు చేపట్టిన తనిఖీలలో భాగంగా ఖమ్మం అర్బన్, పెనుబల్లి, కల్లూరు, సత్తుపల్లి, ఏన్కూరు, తల్లాడ మండలాల్లో ఇప్పటి వరకు 5 అక్రమ బియ్యం రవాణాదారులపై 6ఏ కేసులు నమోదు చేసి 7 లక్షల 29 వేల రూపాయల విలువ గల 213 క్వింటాళ్ల సన్న బియ్యంతో పాటు 12 లక్షల 50 వేల రూపాయల విలువ గల 3 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు.రేషన్ డీలర్లు రేషన్ కార్డుదారులకు మూడు నెలల బియ్యం సక్రమంగా అందించాలని, జూన్ 30 వరకు అన్ని రేషన్ షాపులు తెరిచి ఉంచి బియ్యం పంపిణీ చేయాలని, రేషన్ కార్డుదారులు తప్పని సరిగా తమ రేషన్ తీసుకుని వెళ్లి సన్నబియ్యం పథకం సద్వినియోగం చేసుకోవాలని, సన్న బియ్యం బయట అమ్మితే రేషన్ కార్డు రద్దు చేయడం జరుగుతుందని, అలాగే కొన్నవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు.

## గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు యువకులు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి...)

అమ్మడానికి వెళ్తున్నట్లు చెప్పారు. పోలీసులు వారి వద్ద నుండి 100 గ్రాముల గంజాయి, ఒక మోటార్ సైకిల్, 3 సెల్ ఫోన్ లు స్వాదీనపర్చుకొన్న పోలీసులు అట్టి వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ముగ్గురు కూసుమంచి మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన డెగల గోవర్ధన్, పోలుదాసు రవి, భద్రాచలం కు చెందిన ఆటో డ్రైవర్ పోలుదాసు భద్రయ్య తండ్రి పేరు వెంకన్న లను అరెస్టు చేశారు. అలాగే ఒరిషా రాష్టానికి చెందిన రమేష్ పరారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

# ఖమ్మం జిల్లా ప్రగతి కొనసాగించాలి ముజమ్మిల్ ఖాన్



(మొదటి పేజీ తరువాయి...)

కలెక్టర్ చర్యలు తీసుకున్నారని అధికారులు వెల్లడించారు.అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి, రెవెన్యూ డివిజన్ అధికారులు, జిల్లా అధికారులు, పలువురు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో తమకు ఉన్న అనుభవాలను తెలియజేశారు.అందరి సహకారంతో జిల్లా అభివృద్ధి ఈ సందర్భంగా బదిలీ పై పౌరసరఫరాల శాఖ సంచాలకులుగా వెళ్తున్న ఖమ్మం జిల్లా కలెక్టర్ గా తన ప్రస్థానాన్ని ముజమ్మిల్ ఖాన్ వివరించారు. ఖమ్మం నేల చాలా పవిత్రమైందని, ఇక్కడ పని చేయడంలో చాలా సంతృప్తి లభిస్తుందని, వరదల సమయంలో ఇక్కడి అధికారులు, సిబ్బంది అద్భుతంగా పని చేశారని అన్నారు. ప్రజలకు నేరుగా క్షేత్రస్థాయిలో ఇంటారాక్ట్ అవుతూ వారి సమస్యలు పరిష్కరించేందుకు తనకు అవకాశం లభించిన్నందుకు సంతోషంగా ఉందని అన్నారు.హుస్నాబాద్ లో సబ్ కలెక్టర్ గా మొదటిసారి విధులకు చేరిన కొత్తలో ఒక ముసలావిడ తన దగ్గర వచ్చి దరఖాస్తు ఇచ్చి సమస్య పరిష్కారం చేయాలని కోరిందని, తాను ఇటీవలే చేరానని తన పరిధిలో రాదని చెప్పినా కలెక్టర్ కాబట్టి పరిష్కరించాలని ఆ ముసలమ్మ అడిగినప్పుడు ప్రజలకు వ్యవస్థ పట్ల ఉన్న నమ్మకం మొదటిసారి గమనించానని అన్నారు.కలెక్టరేట్ వ్యవస్థ 250 సంవత్సరాల నుండి ఉందని, మనకు వ్యక్తిగతంగా ఎటువంటి గౌరవం, గుర్తింపు ఉండదని, వ్యవస్థకు ఆ గౌరవం లభిస్తుందని అన్నారు. మనం ఉన్నా లేకపోయినా వ్యవస్థ ప్రజల కోసం పని చేయాలని, వ్యక్తిగత కాంట్రిబ్యూషన్ ఒక్కటి రెండు శాతాలు మాత్రమే ఉంటాయని అన్నారు.మనం న్యాయం ప్రకారం విధులు నిర్వహిస్తే ప్రజల ముఖాలపై కనిపించే సంతోషం నుండి వచ్చే సంతృప్తి ఎక్కడా లభించిందని అన్నారు. శాంతి భద్రతలు సరిగా ఉంటేనే ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. వరదల సమయంలో కార్యాలయానికి పరిమితం కాకుండా పోలీస్ కమిషనర్ నేరుగా ప్రజలలో వెళ్లి పని చేశారని కలెక్టర్ తెలిపారు.గత సంవత్సరం భారీ వరదల నేపథ్యంలో వరద సహాయక చర్యలు, సాధారణ పరిస్థితులను పునరావృతం చేయడం వంటి అంశాలలో ఉద్యోగులు సఫలీ కృతులయ్యారని, ప్రతి ఒక్కరూ తమకు కేటాయించిన విధులను విజయవంతంగా సకాలంలో పూర్తి చేయడం కారణంగా వరదల విపత్తుల నుంచి బయటపడ్డామని, భవిష్యత్తులో వరదలు వస్తే ఎలా ఎదుర్కోవాలో పక్కా ప్రణాళిక తయారు చేసుకున్నామని అన్నారు.మహిళలు అన్ని ప్రాంతాలు, మతాలు, కులాల వారిగా గత కొన్ని దశాబ్దాలుగా వివక్షకు గురయ్యారని, దానిని నివారించేందుకు మహిళలను బలోపేతం చేసేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. 50 శాతం జనాభాను విస్మరిస్తే అభివృద్ధి సాధ్యం కాదని, తన సొంత కుటుంబంలో కూడా మూడవా తరం అద్భుత స్థితిలో ఉందంటే కారణం ఒక మహిళ చదువుకోవడం మాత్రమేనని అన్నారు.దేశం చాలా మారిందని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు బాధ్యత, పారదర్శకత పెరిగిందని, ప్రజలు నిరంతరం గమనిస్తూ మన పని తీరు పర్యవేక్షిస్తున్నారని అన్నారు. మనం ఆశించే మార్పు మన నుంచే ప్రారంభం కావాలని అన్నారు.బాల సదనంలో పిల్లలను మన పిల్లలుగా భావించాలని అన్నారు. అసమానతలను తగ్గించేందుకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. నవ సమాజ నిర్మాణానికి పునాది సంక్షేమ శాఖ ద్వారా వేసే అవకాశం ఉంటుందని, బాల సదనం, అంగన్ వాడి కేంద్రాలకు చేసే పని చాలా సంతృప్తి కలిగించిందని అన్నారు.మహిళా మార్ట్, స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్ ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల ల్యాబ్ ద్వారా స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, వరద సహాయక చర్యలు, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన ఇలాంటి అనేక కార్యక్రమాలు విజయవంతంగా ఖమ్మం జిల్లాలో అమలవుతున్నాయి అంటే దానికి కారణం ఇక్కడ చిత్తశుద్ధితో పనిచేసే అధికారులు, సిబ్బంది ఉండటమేనని అన్నారు.ఉద్యోగులు ప్రభుత్వ విధులను పకడ్బందీగా నిర్వహించడంతో పాటు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ప్రతి రోజూ కొంత సమయం నడవాలని అన్నారు. ప్రతి ఉద్యోగి ప్రభుత్వ విధులతో పాటు తన కుటుంబానికి సమయం కేటాయించాలని అన్నారు.మనకు ఒక పని ఉంటే అధికారులు ఏ విధంగా స్పందించాలని కోరుకుంటామో అదేవిధంగా మన కార్యాలయాలకు వచ్చే ప్రజలతో మనం ప్రవర్తించాలని, ఈ అంశాన్ని ఉద్యోగులంతా గుర్తుంచుకోవాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ స్థాయిలో సేవలు అందించిన ఖమ్మం జిల్లా తనకు ఎప్పుడు ప్రత్యేకంగా నిలుస్తుందని, 12 నెలల కాలంలో తనకు గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికారులు, ప్రభుత్వ సిబ్బందికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం అభివృద్ధి చెందేందుకు, జిల్లా యంత్రాంగం ఉత్సాహంగా పని చేసేందుకు అధికారులను ఎప్పటికప్పుడు మోటివేట్ చేసేందుకు పదవి విరమణ పొందుతున్న సిబ్బందిను సన్మానిస్తూ ప్రస్థానం కార్యక్రమం ప్రారంభించారని తెలిపారు.క్షేత్రస్థాయి పర్యటనలో అధికారులు, సిబ్బంది, ప్రజలతో కలెక్టర్ ఇంటారాక్ట్ అవుతూ వారికి ఏ అవసరాలు ఉన్నాయి, ప్రభుత్వం పరిధిలో వాటిని ఎలా నేరవేర్చాలి అనే కోణంలో చిత్తశుద్ధితో విధులు నిర్వహించారని అన్నారు.స్నేహపూర్వక వాతావరణంలో సజావుగా గత 11 నెలల సమయం గడిచిందని, మహిళల అభ్యున్నతి, ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యా శాఖపై కలెక్టర్ తనదైన ముద్ర వేశారని అన్నారు.అనంతరం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమయంలో జరిగిన కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన ఏవీ ను ప్రదర్శించారు. బదిలీపై వెళ్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వివిధ సంఘాల ప్రతినిధులు, ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దార్ లు, సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి , జిల్లా అధికారులు, తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# జీళ్ళచెరువులో ఉత్సహంగా అమ్మ మాట - అంగన్వాడీ బాట

- హాజరైన డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి, సీడీపీవో కవిత
- 25మంది చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించిన సీడబ్ల్యూఓ





**పాలేరు జూన్ 17 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని రైతు వేదికలో తిరుమలాయపాలెం ప్రాజెక్టు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కూసుమంచి మండల స్థాయిలో మంగళవారం"అమ్మ మాట – అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని డిస్టిక్ వెల్ఫేర్ ఆఫీసర్ రాంగోపాల్ రెడ్డి, సీడీపీవో కవిత, జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షుడు పెంద్ర అంజయ్య ప్రారంభించారు. అనంతరం 25మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. చిన్నారులకు యూనిఫాంలు, పలకలు, బలపాలు అందజేశారు. చిన్నారులు అనేక రకాల వేషధారణలతో అకట్టుకున్నారు. ప్రీ స్కూల్ కార్నర్స్, ప్రీ స్కూల్ మెటీరియల్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పోషకాహారం, ఆటపాటలతో సరదాగా గడిపారు. డీడబ్ల్యూఓ, సీడీపీవో చిన్నారులకు అక్షింతలు వేసి, బొట్టు పెట్టి, వారికి మంచి భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం చిన్నారులకు బిర్యానితో భోజనం పెట్టారు. ఈ సందర్భంగా డీడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అంగన్ వాడీ స్కూల్స్ పిల్లల అభివృద్ధి క్షేత్రాలుగా తీర్చిదిద్దబడుతున్నాయని అన్నారు. కావునా తల్లిదండ్రులు తమ పిల్లందర్నీ కూడా అంగన్ వాడీ కేంద్రాలకు పంపించాలని కోరారు. పిల్లల మేధో వికాసం గురించి అంగన్ వాడీ లో కార్యక్రమాలు నిర్వహించడం వల్ల పిల్లల్లో కలిగే అభివృద్ధి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు రమాదేవి, ఉమా, పుష్పలత, అంగన్వాడీ టీచర్లు ఆదిలక్షి ,సరితా, ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



**కారేపల్లి, జూన్17, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు చేతుల మీదుగా నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుంచి 1 నుండి 5వ తరగతి వరకు 4864 నోట్ పుస్తకాలు సింగరేణి మండలానికి వచ్చాయనీ తెలిపారు. మండలం లో గల మొత్తం 59 ప్రాథమిక , ప్రాథమికోన్నత పాఠశాలలకు నోట్ పుస్తకాలను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు పంపిణీ చేశామన్నారు. ఆ నోట్స్ లను పాఠశాలలలోని విద్యార్థులకు ఉపాధ్యాయులు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం ఐ ఎస్ మోతిలాల్, స్ట్రాంగ్ టీచర్ ఎల్ లక్ష్మణ్, సి సి ఓ భూక్యా విజయ్, సి ఆర్ పి లు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

- పెండింగ్ లో ఉన్న రైతు భరోసా, రుణమాఫీ విడుదల చేయాలి
- కొండేబోయిన నాగేశ్వరరావు



**కారేపల్లి, జూన్17, ప్రజా జ్యోతి:** రాష్ట్రంలో అధికారంలోకి రావటానికి ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసగించారని, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కారేపల్లిలో జరిగినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీలు అధికారం చేపట్టిన వంద రోజులలో అమలు చేస్తామని చెప్పి 18 నెలలు గడిచిన హామీలు అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ మధ్యతో నిలిపారని, రైతు భరోసా పూర్తి చేయలేదు. ఇందిరమ్మ అత్మీయ భరోసా, కళ్యాణలక్ష్మి తులం బంగారం కు అతిగతీ లేదని విమర్శించారు. స్థానిక ఎన్నికల రానున్న తరుణంలో హామీల అమలంటూ సాగదీత ధోరణి చేయవద్దన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పెండిరగ్‌లో ఉంచిన రైతు భరోసా మొత్తం ఒకేసారి విడుదల చేయాలని, రుణమాఫీ పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీలు అమలు చేయకుండా ప్రజల్ని ఓటు అడిగే హక్కు కాంగ్రెస్‌కు లేదన్నారు. ప్రజలు నమ్మేలా హామీలు వెంటనే అమలు చేసి ఓట్ల కోసం ప్రజాక్షేత్రంలోకి రావాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, కే.ఉమావతి, సోసైటీ డైరక్టర్ కొత్తూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మామిళ్లగూడెం యూ.పి.హెచ్.సి.ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మంగళవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా మమిల్లగూడెం యూ.పి.హెచ్.సి.ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. క లావతి బాయి సందర్శించారు. ఈ సందర్శనలో సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. యూపీఎచ్సీకి వచ్చిన పేషెంట్లతో మాట్లాడి అందుబాటులో ఉన్న వైద్య సేవలను సమీక్షించారు. ఫార్మసీ ఆఫీసర్, నర్సింగ్ సిబ్బంది డ్యూటీ చార్ట్, ల్యాబ్ టెక్నీషియన్ సేవలను పరిశీలించారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాల అమలును పరిశీలిస్తూ, రికార్డుల పరిశీలన చేశారు. చిన్నారుల్లో డయేరియా నివారణకు జూన్ 16 నుండి ప్రారంభమైన స్టాప్ డయేరియా కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. జూన్ నుండి నవంబర్ వరకు మలేరియా, డెంగీ, ఫైలేరియా, చికెన్‌గునియా వంటి దోమల వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రై డే కార్యక్రమాన్ని ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహించాలని, ఫాగింగ్, లార్వా నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల భాగస్వామ్యం పెంచాలని సూచించారు. జ్వరం, వాంతులు, విరేచనాల వంటి సమస్యలు వస్తే తక్షణమే వైద్య సేవలు పొందాలని సూచించారు. ఆశలు, ఏఎన్ఎంలు ప్రజలకు అందుబాటులో ఉండాలని, డాక్టర్లను పారామెడికల్ సిబ్బంది విధులు పర్యవేక్షించాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉండే సిబ్బందిపై సర్వీస్ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పర్యటన లో యుపి హెచ్‌సి వైద్య అధికారి డా. కృష్ణ చైతన్య ఇతర యుపి హెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

## నగరంలో ట్రాఫిక్ సమస్యలు పట్ల ఆటో డ్రైవరు జాగ్రత్త వహించాలి

- పర్మినెంట్ ఆటో అడ్డాలు ఏర్పాటు చేయాలి




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ నాయకులు పేర బోయిన మోహన్ రావు అధ్యక్షతన ఆటో యూనియన్ జిల్లా జేఏసీ సమావేశం జరిగింది . ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఖమ్మం నగరంలో ట్రాఫిక్ సమస్యల గురించి నిన్న ట్రాఫిక్ ఏసిపి , సిఐ , ఎస్ఐ లతో ఆటో యూనియన్ నాయకులు మరియు ఆటో డ్రైవర్ల తో సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశంలో అధికారులు కొన్ని ప్రాంతాల్లో కొన్ని ఆటోలు మాత్రమే పెట్టాలని సూచించడం జరిగింది . అలాగే ఆటో కాగితాలు ఉండాలని ట్రాఫిక్ ను అక్కడ ఉన్న ఆటో అడ్డా డ్రైవర్లే చూడాలని అన్నారు . ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ మరికొన్ని చోట్ల ఆటో స్టాండ్లు ఇవ్వాలని , అలాగే పర్మినెంట్ ఆటో అడ్డాలు ఏర్పాటు చేయాలని , ఆటో కాయితాలకు కొద్ది రోజులు సమయం ఇవ్వాలని ఆటో యూనియన్ చేసి ఎస్ హెచ్ ఓ కి తెలియజేయాలని నిర్ణయించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ జేఏసీ నాయకులు ఐ ఎన్ టి యు సి నాయకులు నరాల నరేష్ , పాల్వంచ కృష్ణ , సీఐటీయూ నాయకులు జిల్లా ఉపేందర్ , ధరావత్ రాందాస్ , బి.ఆర్.టి.యు నాయకులు షేక్ సత్తార్మియా , ఏఐటీయూసీ నాయకులు రావుల శ్రీను , టి యు సి ఐ నాయకులు శ్రీను , లక్ష్మీనారాయణ , టి ఎన్ టి యు సి నాయకులు రవీందర్ మరి కొంతమంది నాయకులు పాల్గొన్నారు .

## గిరిజన తెగల కలలు సాధికారిత కోసం మండలంలోని పలు గ్రామాలు ఎంపిక

- ఎంపీడీవో సిలార్ సాహెబ్

**తిరుమలయపాలెం, జూన్ 17, ప్రజా జ్యోతి :** గిరిజనుల సంక్షేమం ఆచరణ దిశగా కేంద్రప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి ధర్తి ఆబ జన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం ద్వారా 700 కు పైగా ఉన్నటువంటి గిరిజన తెగలు యొక్క కలలు సాధికారిత కోసం ఖమ్మం జిల్లా నందు ఎంపిక కాబడిన ఆరు మండలాలలో తిరుమాలాయపాలెం మండలం నందు సుద్దవాగుతండా, సోలిపురం, లక్ష్మీదేవి పల్లి, హైదరసాయిపేట, గిరిజన గ్రామాలుగా ఎంపిక అయ్యాయని ఎంపీడీవో సిలార్ సాహెబ్ తెలియజేశారు. వారు మాట్లాడుతూ మంగళవారం సుద్దవాగు తండ నందు సర్వే కార్యక్రమం ప్రారంభం అయినది. సర్వే అంశాలు అందరికి ఆధా ర్ కార్డులు, ఆయుష్మాన్భవ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు అందినవా లేవా, అందరికి విద్యుత్ సౌకర్యం ఉన్నదా లేదా, అందరికి కిసాన్ క్రెడిట్ కార్డులు ఉన్నాయా లేవా అను తదితర అంశాలతో సర్వే నిర్వహన తిరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిలార్ సాహెబ్, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ ఖలీల్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్షి , పంచాయతీ కార్యదర్శి సంతోష్ , ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ శాఖ అధ్యక్షుడిగా తేలపుట్ల గోపి మాదిగ ఎన్నిక

- పార్టీని సంస్థాగతంగా పటిష్ట పరిచేందుకు కృషి చేస్తా : గోపి మాదిగ



**బోనకల్,జూన్ 17,(ప్రజాజ్యోతి):**జులై 7న ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ వేడుకలు పురస్కరించుకొని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని జానకిపురం గ్రామంలో నూతన గ్రామ కమిటీ ఎన్నిక సమావేశం ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట హనుమంతరావు మాదిగ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి చిలక నాగరాజు మాదిగ పాల్గొని జులై 7న 31 వ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలతో పాటు మంద కృష్ణమాదిగ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన గ్రామ నూతన కమిటీ ఎన్నికలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడిగా తేలపుట్ల గోపి మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు,చిలక నరేష్ అధికార ప్రతినిధిగా,కర్లకుంట హర్షవర్ధన్ ప్రధాన కార్యదర్శిగా,పెరబత్తిని పవన్ ఉపాధ్యక్షుడిగా,కోట నాగబాబు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాళ్లూరి ప్రకాశం మాదిగ,కోట గోపి మాదిగ, కోట లోకేష్ మాదిగ,మేకల మురళి మాదిగ, చిలక రేవంత్ మాదిగ గ్రామ పెద్దలు గద్దల పెద్ద పుల్లయ్య మాదిగ,చిలక సూర్యనారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు : కొనకళ్ళ సుధ

- సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిన్నారులకు బ్యాగులు పంపిణీ





**సత్తుపల్లి జూన్17(ప్రజాజ్యోతి):** చదువుతూనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుం దని,సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, సునాతన ఆయుర్వేద వైద్యు రాలు డాక్టర్ కొనకళ్ళ సుధారాణి అన్నారు. మండల పరిధిలోని రుద్రాక్షపల్లి లో గల కొమ్ముగూడెం మండల పరిషత్ పాఠశాలలో 41 మంది చిన్నారులకు సుధా హెర్బల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్కూలు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గిరిజన గ్రామమైన చిన్నారులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతుండగా,వారికి బ్యాగులు ఎంతగానో ఉపయోగపడతాయని శ్రద్ధగా చదువుకుంటే,భవిష్యత్తు ఉజ్వల భవిష్యత్తు గా మారుతుందని అన్నారు. చదువుతోపాటు క్రీడారంగంలోని నైపుణ్యం కనపరచాలని, పిల్లలకు ఆరోగ్యం పై జాగ్రత్త వహించాలని వారి తల్లిదండ్రులకు సూచనలు సలహాలు అందజేశారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత అని మొక్కలు విలువ తెలియజెప్పి,పాఠశాలలో మొక్కలు నాటారు. ఇలా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేయడం పట్ల సత్తుపల్లి ఎంఈఓ నక్క రాజేశ్వరరావు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు మధు, చిన్నారులు లు పాల్గొన్నారు.

# చిన్న తిరుపతిని పరిశీలించిన టీటీడీ అధికారులు

- జీళ్ళచెరువు వెంకటేశ్వరస్వామి దేవాలయంను పరిశీలించిన టీటీడీ అధికారులు
- అభివృద్ధి పనుల ప్రతిపాధన కోసం పరిశీలన

**పాలేరు జూన్ 17 ప్రజా జ్యోతి :** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఇంజనీరింగ్ అధికారులు మంగళవారం పరిశీలించారు. ఇటీవలే కూసుమంచి మండలానికి వచ్చిన రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని జీళ్ళచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జీళ్ళచెరువు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం అభివృద్ధి గురించి చర్చించారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి టీటీడీ పాలక అధికారులతో చర్చించినట్లు తెలుస్తోంది. దీంతో మంత్రి రిక్వెస్ట్ మేరకు తిరుమల తిరుపతి దేవస్థానం స్పందించింది. ఖమ్మం జిల్లాలో పలు దేవాలయాలను పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులకు టీటీడీ ఆదేశించింది. వారి ఆదేశాల మేరకు టీటీడీ ఇంజనీరింగ్ అధికారులు డీఈ ఎం. నాగభూషణం ఏఈ జగన్మోహన్ రావు ఖమ్మం జిల్లాలోని కొన్ని దేవాలయాల అభివృద్ధికి పనులను గుర్తించే విషయమై మంగళవారం ఖమ్మం జిల్లాలో పర్యటించారు. అందులో భాగంగానే జీళ్ళచెరువు వెంకటేశ్వరస్వామి దేవాలయంను పరిశీలించి అభివృద్ధికి కావాల్సిన పనుల వివరాలను స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. గుట్ట ప్రాంతం, దేవాలయం ప్రాంగణం, మెట్లు, ఎగువ, దిగువ ప్రాంతాలను ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించారు. వాటికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మి– లక్ష్మినారాయణ, కాంగ్రెస్ నాయకుడు పెండ్ర అంజయ్య, అర్చకులు చిలకమర్రి స్వామినాథ్, జూనియర్ అసిస్టెంట్ మురళీ దేవాలయం విశిష్టత గురించి అధికారులకు వివరించారు.

**దేవాలయం అభివృద్ది సహకరిస్తాం. డీఈ**

జీళ్ళచెరువు వెంకటేశ్వరస్వామి దేవాలయంను పరిశీలించిన డీఈ ఎం. నాగభూషణం మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి ఉం టుందన్నారు. దేవాలయం అభివృద్ది కావాల్సిన పనులను గుర్తించి మాకు సమాచారం మెయిల్ ద్వారా అందిం చాలని కోరారు. పనుల ప్రాముఖ్యతను భట్టి టీటీడీకి ప్రతిపాధనలు చేస్తామని హామి ఇచ్చారు.





**అధికారులకు ఘనంగా స్వాగతం పలికిన అధికారులు, నాయకులు.**

దేవాలయం పరిశీలనకు తిరుపతి నుంచి వచ్చిన అధికారులను స్థానిక అధికారులు, అర్చకులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. పూర్ణ కుంభంతో స్వాగతం పలికి ఆల యంలో ప్రత్యేక పూజలు చేశారు. అధికారులను ఆలయ చైర్మన్ అంబాల వెంకటలక్ష్మినారాయణ, కాంగ్రె స్ నాయకులు పెండ్ర అంజయ్య ఘనం గా సన్మానించారు.

## రైతు భరోసా నిధులు విడుదల పట్ల హర్షం వ్యక్తం

- మాజీ సి డి సి చైర్మన్ మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు



**పాలేరు జూన్ 17 ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల వానాకాలం పెట్టుబడి సహాయాన్ని విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కూసు మంచి మాజీ ఎంపీపీ మాజీ సి డి సి చైర్మన్ జూకూరి గోపాలరావు ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 1000 కోట్ల చొప్పున తొమ్మిది రోజులు 9, వేల కోట్ల రూపాయలను రైతుకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా నిధులు విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతన్నల మేలుకోరే ప్రభుత్వం అని అన్నారు. రైతుల పక్షపాతి కాంగ్రె స్ పార్టీ ప్రభుత్వం ఈ ప్రభుత్వానికి రైతన్నల సంపూర్ణ మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వనం మధుసూదన్ రావు, బొక్క ఇంద్రసేనారెడ్డి, గద్దె శ్రీనివాసరావు, పెదవిటి శ్రీనివాస్ రెడ్డి, కందునూరు ఏడుకొండలు, వాసంశెట్టి మోహన్ రావు, లక్ష్మినారాయణ, బండారు శ్రీనివాసరావు, సంద్ర ఉపేందర్, బాదం శెట్టి శ్రీనివాసరావు, ఏర్ల నరేష్, అజ్మీర కిరణ్, సొసైటీ డైరెక్టర్ చిమ్మటి నరసయ్య ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పని సరోజన, జూకూరి గురునాథం, వాసంశెట్టి సుగుణయ, దాసరి కోటయ్య కుంచాల గోవర్ధన్ సింహాద్రి తదితర రైతు సోదరులందరూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఎంపీ రఘురాం రెడ్డి ఔదార్యంతో ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు

- క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేసిన పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణ కుమారి, కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్
- పాల్గొన్న ఐఎన్ టీయూసీ బాధ్యులు
- వివిధ అడ్డాల నుంచి అధిక సంఖ్యలో హాజరైన ఆటో డ్రైవర్లు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**స్థానిక పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఔదార్యం చూపి ఆటో డ్రైవర్ల కోసం ఖాకీ చొక్కాలను సిద్ధం చేయించారు. నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో మంగళవారం పీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ వివిధ అడ్డాల నుంచి తరలివచ్చిన ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా.. మద్దినేని స్వర్ణకుమారి మాట్లాడుతూ.. ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆటో డ్రైవర్లకు.. యూనిఫామ్ చొక్కాలను ఎంపీ సమకూర్చడం..ఎంతో సంతోషకరమని అన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ..కార్మికులందరికీ ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో..: ఐ ఎన్ టీయూసీ ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సీహెచ్. విప్లవ్ కుమార్, కార్పొరేటర్ దొడ్డా నగేష్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పరికిపల్లి శ్రీను, ఆటో వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు జంగిపల్లి ప్రసాద్, సంఘం బాధ్యులు సిద్దల నగేష్, తోట సైదులు, కే. మధు, ఏ.ప్రభాకర్ పాల్గొన్నారు.

